## కేంద్రం కులగణనకు మూలం రాహుల్ గాంధీ యే



4


# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

శనివారం 03 మే 2025 | తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


### పంట మార్పిడి విధానంతో...

# అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చు

**రాష్ట్ర మంత్రి తుమ్మల**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చని, అకాల వర్షాల వల్ల దెబ్బతినని ఆయిల్ పామ్ వంటి లాభాసాటి పంటను రైతులు సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలం సూర్య తండాలో గురువారం నాటి అకాల వర్షం, తీవ్రమైన గాలులకు దెబ్బతిన్న బొప్పాయి తోటలను, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మిగతా 2లో..








అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం ఆపరేషన్ కగార్‌ను వ్యతిరేకిస్తూ ఈరోజు ఖమ్మం జడ్పీ సెంటర్‌లో జరిగిన మానవహారంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

కెరటం న్యూస్, ఖమ్మం బ్యూరో



## కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేస్తేచాలు..

- మంచి పదవులు లభిస్తాయి
- పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

3

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

- ఖమ్మంలో భారీ మానవహారం

5



## 16న ఖమ్మం నగర కార్పొరేషన్ కార్యాలయాల ముట్టడి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నగర పరిధిలోని పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఈనెల 16 న ఖమ్మం నగర కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టనించనున్నట్లు సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలియజేశారు. శుక్రవారం నాడు స్థానిక సుందరయ్య భవనం నందు పార్టీ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో నున్నా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రభుత్వం ఆర్భాటంగా ప్రజలకు 6 గ్యారంటీల పేరుతో పథకాలు వాగ్దానం చేసి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రూ.12 వేలు ఇస్తామని వాగ్దానం చేసి గ్రామీణ ప్రాంతాల్లో అనేక కొర్రీలు పెట్టి ఇవ్వడం లేదని ఆరోపించారు. భూమిలేని పేదలు పట్టణాల్లో ఉంటే పేదలు కారా అని ఆయన ప్రశ్నించారు. పట్టణ పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేస్తూ ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో భూములు లేక ఉపాధి కరువై పట్టణ ప్రాంతాలకు వలసలు వచ్చి అడ్డా కూలీలుగా జీవనోపాధి పొందుతున్న పేదలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం నగర పరిధిలోని ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. అనేక సంవత్సరాలుగా కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకొని ఎదురుచూస్తున్నారని కొత్త పెన్షన్లు వెంటనే ఇవ్వాలన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. నగర పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్ల మంజూరు చేయాలన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో సరైన మాస్టర్ ప్లాన్‌ని రూపొందించాలని వారు అన్నారు. అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని అనేక కారణాల చేత వాటిని ఇంకా పెండింగ్లో ఉంచారని ఆన్లైన్లో పెండింగ్ ఉన్న వాటిని వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ప్రజలు ఎదుర్కొన్న సమస్యల పైన సిపిఎం ఆధ్వర్యంలో జరగబోయే మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు జబ్బార్, నవీన్ రెడ్డి, మీరాసాహెబ్, తిరుపతి రావు, భూక్యా శ్రీనివాస్, సుదర్శన్, నాగ సులోచన, నాగుల మీరా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కాంగ్రెస్ నాయకుల అభినందనలు



**గాంధీనగర్ కాలనీ, కెరటం న్యూస్**

గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. గ్రామానికి చెందిన టెన్త్ క్లాస్ ఎంతో కష్టపడి చదివి ఉత్తీర్ణులైన పిల్లలందరికీ స్వీట్లు అందజేసి అభినందనలు తెలిపారు. మరియు పిల్లలందరికీ ఇంకా ఉన్నత స్థానంలో ఎదగాలని వారు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఓర్సు వీరభద్రం, గాంధీనగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్, పెనుగొండ వెంకన్న, బూరుగడ్డ లక్ష్మీనారాయణ, ఎస్.కె మదర్, ఎస్.కె కాసిం, బాబా, ఖాన్, పెనుగొండ ప్రసాద్, బత్తుల రాంబాబు, రాజు, బోయకొండ,పాల్గొన్నారు.

## పంట మార్పిడి విధానంతో...

# అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చు

(మొదటిపేజీ తరువాయి..)

అకాల వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 25 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందని, గత రెండు, మూడు రోజులుగా కురిసిన రాళ్ల వాన, అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలపై కలెక్టర్లు నివేదికలు పంపారని మంత్రి తెలిపారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు తాత్కాలిక సహాయం అందిస్తూ, ఏప్రిల్, మే నెలలో వచ్చే రాళ్ళ వానలకు పంట నష్టపోకుండా ఉండాలంటే ఆ కాలంలో తగిన పంటలు సాగు చేయాలని మంత్రి తెలిపారు. బొప్పాయి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలు నష్టపోతున్నాయని, ప్రభుత్వం అందించే పరిహారం సరిపోవడం లేదని, రైతు నష్టపోకుండా ఉండాలంటే పంట కాలం, పంటలు మార్చుకోవాలని మంత్రి సూచించారు. ఆయిల్ పామ్ వేసిన రైతులు అకాల వర్షాలతో నష్టపోవడం లేదని, రైతులందరూ ఆలోచన చేసి లాభసాటి పంటలు



సాగు చేయాలని అన్నారు. పంట మార్పిడి విధానం తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. నష్టం జరిగిన రైతులకు తాత్కాలికంగా ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని, భవిష్యత్తులో ఇటువంటి నష్టాలు జరగకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధిర డిపో జేఏసీ ఆధ్వర్యంలో.... సమ్మె సన్నాహక పోస్టర్ ఆవిష్కరణ

**మధిర, కెరటం న్యూస్**

మధిర డిపో జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల మే 7వ తేదీన మొదటి డ్యూటీ నుండి జరుగు సమ్మెను జయప్రదం చేయాలని పోస్టర్ను ఖమ్మం రీజియన్ జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలియం చేయాలని, ట్రేడ్ యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, 2017 సంవత్సర వేతన సవరణ బకాయిలు చెల్లించాలని, కొత్త అలవెన్సు అమలు చేయాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు 2017 వేతన సవరణ జరిగి అన్ని బకాయిలు చెల్లించాలని, 2021,2025 వేతన సవరణలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సిబ్బందిపై అధిక ఫన్నీ భారాలు



తగ్గించాలని, బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ కారణంగా నిరపారాదులైన డ్రైవర్లను శిక్షించరాదని , వారిని వైద్య పరీక్షలకు పంపాలని, మహాలక్ష్మి పథకం అమలు జరిగే తప్పులకు సిబ్బందిని అక్రమంగా శిక్షించురాదని అన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను కేంద్రం ప్రభుత్వం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు కొని ఆర్టీసీకి ఇవ్వాలని, కారుణ్య నియామకాలు రెగ్యులర్ రెగ్యులర్ ప్రతిపాదన కింద పని చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని అద్దె బస్సుల మరియు ఎలక్ట్రిక్ బస్సుల డ్రైవర్లను ఇతర సిబ్బందిని ఆర్టీసీలోనికి తీసుకోవాలని 2019 సమ్మె కాలంలో ఉద్యోగులపై నమోదు చేసిన పోలీస్ కేసులను ఎత్తివేయాలని, పిఎఫ్, సీసీఎస్ నుండి యాజమాన్యం వాడుకున్న డబ్బులను వడ్డీతో సహా చెల్లించాలని, ఔట్సోర్సింగ్ మరియు కాంటాక్ట్ ల పేరు మీద పనిచేస్తున్న అధికారులను సూపర్వైజర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిమ్మినేని రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే. అరుణకుమారి, సహాయ కార్యదర్శి ఎం రామచంద్ర రావు , రీజియన్ నాయకులు లాజర్, మధిర డిపో అధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు , ఎం గోపాలరావు, జెవి కృష్ణారావు ,జేఏసీ సభ్యులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేయడం జరిగింది.

# 53వ డివిజన్‌లో చలివేంద్రం ప్రారంభం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం గట్టయ్య సెంటర్ లో భారతీయ జనతా పార్టీ 53వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీలత, ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు వెంకటనారాయణ యాదవ్ సమక్షంలో మండుతున్న ఎండలకు ప్రయాణికుల మరియు 53వ డివిజన్ ప్రజల దాహం తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్నటువంటి చలివేంద్రాన్ని జిల్లా బీజేపీ అధ్యక్షులు నెల్లూరి కోటీశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో



గోవిందరావు, పెరుగు వెంకటరమణ, సన్నే ఉదయ ప్రతాప్, అల్లిక అంజయ్య, నున్న రవి, ఈవి రమేష్, మంద సరస్వతి, మేకల నాగేందర్, వేల్పుల సుధాకర్, వీరవెల్లి రాజేష్, రవి రాథోడ్, శ్యామ్ రాథోడ్, తాజనత భద్రం, గుత్తా వంశీ కుమిలి శీను, కొనతం లక్ష్మణ్, గడిల నరేష్, మారుతి వీరభద్ర ప్రసాద్, అనిత, విజయ రెడ్డి, 2 టౌన్ నాయకులు డివిజన్ ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేస్తేచాలు..

- మంచి పదవులు లభిస్తాయి
- పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి కచ్చితంగా మంచి పదవులు లభిస్తాయని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం సత్తుపల్లి లోని ఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభా ప్రాంగణం వద్ద కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సభ ప్రారంభానికి ముందు పహాల్గామ్ తీవ్ర వాదుల దాడిలో మృతి చెందిన వారికి మౌనంపాటించారు. పార్టీ సంస్థాగత నిర్మాణం ఇన్ చార్జ్ నాయిని రాజేందర్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌లతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. గ్రామ, మండల స్థాయి నుంచి నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ, అభివృద్ధి పాలన నడుస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో.. ఆరు గ్యారెంటీల్లో అత్యధికంగా అమలవుతున్నాయని చెప్పారు. నాయకులంతా గ్రామ గ్రామాన ప్రజల చెంతకు మన పథకాలను తీసుకెళ్లాలని కోరారు. బీఆర్ఎస్ గత పదేళ్లలో చేసింది ఏమీ లేదని విమర్శించారు.

కార్యక్రమంలో: కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్ చార్జ్ బత్తిని శ్రీనివాస్, కో ఆర్డినేటర్ అనిల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్ర శేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యా, బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు చైర్ పర్సన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వంగవీడు శివారు ప్రాంతంలో పేకాటరాయుళ్లు అరెస్టు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర మండల పరిధిలోని వంగవీడు గ్రామ శివారులోని చెరువులకు ప్రాంతంలో పేకాడుతున్న వారిని అదుపులో తీసుకున్నారు మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి. విశ్వసనీయ సమాచారం మేరకు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల వంగవీడు గ్రామ శివారులో పేకాడుతున్న పేకాట స్థావరాలపై ఎస్సై లక్ష్మీ భార్గవి తమ సిబ్బంది కోట ధర్మ, శంకర్ లతో కలిసి దాడి నిర్వహించినా ఈ దాడుల్లో పేకాడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలియజేశారు. అరెస్ట్ అయిన వారి వద్ద నుండి ఒక బైక్ (AP20 ఏహెచ్ 9392), ఒక మొబైల్, రూ. 1200 నగదును స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు సమాచారం.

# 70 లక్షల మొక్కలు నాటడమే వన మహోత్సవ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి జిల్లా బ్యూరో, కెరటం న్యూస్**



2025-26 వన మహోత్సవంలో భాగంగా 70 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో అన్ని శాఖల అధికారులతో వనమహోత్సవంపై ఐటీడీఏ పీవో రాహుల్ మరియు అటవీశాఖాధికారి కృష్ణ గౌడ్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని లక్ష్యంతో ప్రభుత్వం ఏటా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపడుతుందని, దీనిలో భాగంగా అన్ని శాఖలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ ఏడాది వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతులకు, ఇంటి ఆవరణ, రహదారుల వెంట, కెనాల్ బండ్ ప్లాంటేషన్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యధికంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు 30 లక్షల మొక్కలు, టీ జి ఎఫ్ డి సి శాఖకు 12 లక్షల మొక్కలు, అటవీశాఖ 10 లక్షలు, సింగరేణి 10 లక్షలు, ఉద్యానవన శాఖ 5.7 లక్షలు, వ్యవసాయ శాఖ 5 లక్షలు,ఇరిగేషన్ 2 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యాలను నిర్దేశించారు. వన మహోత్సవంలో భాగంగా నాటే మొక్కలు ఎక్సైజ్ శాఖ అధికారులు తాటి మరియు ఈత చెట్లను నాటాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మునగ మొక్కలు, అటవీశాఖ వెదురు మొక్కలు, విద్యాశాఖ అధికారులు అన్ని పాఠశాలల్లో ఔషధ మొక్కలు అయినటువంటి తులసి, కరివేపాకు, ఉసిరి, మునగ మరియు వెలగ మొక్కలను నాటాలన్నారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న కెనాల్ బండ్ ప్లాంటేషన్ లో సుబాబులు మరియు వట్టివేర్లు మొక్కలు నాటాలన్నారు. ఆసక్తి గల రైతులకు అటవీ శాఖ నర్సరీలలో టేకు, ఎర్రచందనం మరియు వెదురు మొక్కలు అందుబాటులో ఉన్నాయని అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించటానికి ఖచ్చితమైన ప్రణాళికను రూపొందించుకోవాలని, వారికి కావలసిన మొక్కలను గ్రామీణ అభివృద్ధి సంస్థ నర్సరీ నుండి తీసుకోవాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల త్రవ్వకం చేపట్టాలన్నారు. మొక్కలు నాటడం తో పాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కిషోర్, ఇరిగేషన్ ఈ ఈ అర్జునరావు, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి చేయాలి



**కామేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఇటీవల కురిసిన అకాల వర్షాలు తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అన్నారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం బృందం బుధవారం రాత్రి కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను, మిర్చి, ధాన్యం కలాలు ను కామేపల్లి, ముచ్చర్ల, జాస్తిపల్లి, బాసిత్ నగర్ తదితర గ్రామాల్లో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ అనేక గ్రామాల్లో మామిడి తోటల్లో కాయలు గాలి, వర్షం కి రాలిపోవడం జరిగింది, బొప్పాయి తోటలు పూర్తిగా విరిగి పడిపోయి రైతులకు నష్టం జరిగింది అన్నారు, కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం తడిసి పోయింది అని, మిర్చి, మొక్కజొన్న రైతులకు కూడా నష్టం వాటిల్లింది అన్నారు, ఒకప్రక్క సరైన ధర లేక మిర్చి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని మరోవైపు అకాల వర్షాలు కురిసి కల్లాలో ఉన్న మిర్చి తడిసి పోయింది అన్నారు. అకాల వర్షాలు తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి అని, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం కామేపల్లి మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ, వీరభద్రం, రాములు, అమరనేని కృష్ణ, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహా ప్రతిష్ఠకు రండి సార్...

- ఎంపీ వద్దిరాజుకు ఆత్మీయ ఆహ్వానం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన శ్రీకంఠమహేశ్వర స్వామి- సురమాంబదేవి విగ్రహ ప్రతిష్ఠ కమిటీ, గౌడ సంఘం ప్రముఖులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు. శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి- సురమాంబదేవిల విగ్రహ ప్రతిష్ఠ, కళ్యాణోత్సవం సందర్భంగా ఈనెల 4వతేదీ నుంచి 9 వరకు తమ గ్రామంలో జరిగే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్రకు గౌడ సంఘం ప్రముఖులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎంపీ వద్దిరాజును కలిసిన ప్రముఖులలో చింతనూరి వెంకన్న, పెరుమాండ్ల ఎల్లా గౌడ్, బొగ్గుల యాలాద్రి, మోడెం వెంకటేశ్వర్లు, ఓరుగంటి వెంకన్న, వేముల రాజేష్ ఉన్నారు.



# కేంద్రం కులగణనకు మూలం రాహుల్ గాంధీ యే

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం జాతీయ కుల గణన చేపట్టాలని నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని కేంద్రం అమలుపరచడం ఇది కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ విజయంగా భావించి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. జిల్లా పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు రాహుల్ గాంధీ ఆలోచన విధానం కాంగ్రెస్ పార్టీ విజంగా పరిగణించి కేంద్ర ప్రభుత్వ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిత్రపటానికి వారి ఆలోచనను తెలంగాణ రాష్ట్రంలో అమలుపరిచి దేశానికే దిక్సూచిగా మారిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... ఏదైతే రాహుల్ గాంధీ మాట చెప్పారో దాన్ని మా పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు పరుస్తామని చెప్పారు ఆనాడు భారత్ జోడోయాత్రలో చెప్పడం జరిగింది కానీ ఆనాడు బిజెపి ప్రభుత్వం వాళ్లు చెప్పారు ఇది సాధ్యపడదు ఇది జరగదని చెప్పారు అని రాహుల్ గాంధీ మాత్రం జనగణ కులగణ జరగాల్సిందే అని చెప్పినారు ఒకవేళ మేము అధికారంలోకి రాకపోతే మేము ఏ రాష్ట్రంలోని అయితే అధికారంలో ఉంటాము ఆ రాష్ట్రంలో ఖచ్చితంగా జనగణన కుల గణన చేసి అమలు పరుస్తామని చెప్పినారు ఈనాడు దాన్ని రోల్ మోడల్ గా తీసుకొని ఈనాడు కేంద్ర ప్రభుత్వం జాతీయ జనగణన, కుల గణన చేపట్టినందుకు గర్వపడుతున్న దేశానికి ఏది ప్రజలకు అవసరమో భవిష్యత్తు తరాలకు అవసరముంటదో దాన్ని కనుక్కొని ప్రజలకు అవసరం ఉన్నదో చేయడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయని ఈ దేశానికి స్వతంత్రాన్ని గాని ఏంటి లేకపోతే ఈ దేశానికి కావలసిన ప్రాజెక్టులు కట్టించటం గాని భవిష్యత్తులో రైతులందరూ సస్యశ్యామలంగా పంటలు పండించుకోవడానికి నదుల అవసరమని ఆనాడు ప్రాజెక్టులు కట్టించిన అలాగే ఇండస్ట్రీస్ తీసుకొచ్చాం అదే అదే విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రజలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఇబ్బందులు పడుతున్నారని నీళ్లు నిధులు నియామకాలు కావాలని అనేక ఉద్యమాలు చేపడుతుంటే వారి ఆలోచన విధానాన్ని పరిగణలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాడు కేంద్ర ప్రభుత్వంలో మేముండే ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఏది చేసినా ఈ దేశానికి ఆదర్శవంతంగా ఇచ్చేది తెచ్చేది కాంగ్రెస్ పార్టీ నేనని ఈ కార్యక్రం తోనే మీ అందరికీ అర్ధమయ్యే ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున మేము రాహుల్ గాంధీని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాం ఈ విజయాన్ని వాళ్ళదని చెప్పుకోవడానికి బీజేపీ వాళ్లు సతమతమవుతున్నారు వాళ్లని వాళ్లు సమర్థించుకోలేక ఇది మేమే చేశామని చెప్పుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు వారు ఈ కార్యక్రమం ప్రజల మనసులో ఇరస్థాయిగా నిలుచుకోవాలని రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని ఈనాడు కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకు ఈరోజు కుల గణన చేపట్టాల్సి వచ్చిందని రాహుల్ గాంధీ గారికి మరొక మారు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. జిల్లాపి సి సి అబ్జర్వర్ వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే గౌరవ శ్రీ నాయని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి సేవ చేయాలనే ఆలోచన విధానం ప్రజల అవసరాలు తీర్చడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంటదని కాంగ్రెస్ పార్టీ ఏదైనా చేయగలుగుతది కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని ఈనాడు బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ పార్టీ నిర్ణయాల మీద ఆధారపడి ఉందని ఈ నిర్ణయాన్ని దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని కాంగ్రెస్ పార్టీ విజయంగా రాహుల్ గాంధీ కృషి మరో మారు దేశ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుంది రుజువు అయింది. రాహుల్ గాంధీ పాదయాత్ర అప్పుడు ఏమైతే హామీలు ఇచ్చాడో అవన్నీ ఇప్పటికీ ప్రజల చెవులలో మారుమోగుతున్నారు కులగణన చేపడితేనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉంటుంది రిజర్వేషన్లు గాని ఇంకా ఏదైనా సంక్షేమ పథకాలు గాని లేదా ఈ ప్రజలకు ఏదైతే అవసరమో అది కచ్చితంగా అమలుపరచడానికి కులగణన అనేది చాలా ముఖ్యమైన అంశమని ఇది రాహుల్ గాంధీ ఆనాడే మేము కేంద్రంలో అధికారంలోకి వస్తే అమలు పరుస్తామని మేము కేంద్రంలో అధికారులకు రాలేని పక్షంలో మేము ఏ రాష్ట్రంలో అయితే అధికారంలో ఉంటామో ఆ రాష్ట్రంలోని ఖచ్చితంగా కుల గణన జన గణన చేసి తీరుతామని రాహుల్ గాంధీ చెప్పిన ఆలోచన విధానం ఈనాడు దేశ భవిష్యత్ ఆధారపడి ఉన్నది కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తప్పని పరిస్థితుల్లో తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడదని తెలియజేస్తున్నాను నాడు రాహుల్ గాంధీ ఏదైతే ఈ కుల గణన జన గణన చేయాలన్నారు బిజెపి నాయకత్వం పార్లమెంట్లో గాని బయట గాని ఇది సాధ్యపడదు అని రాహుల్ గాంధీని హేళన చేసినారు ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టి రాష్ట్రంలోని రోల్ మోడల్గా నిలిచిందని ఈ విధంగా చేస్తే ప్రజలకు ఉపయోగపడుతుందని అసెంబ్లీలో చట్టం చేసి అమలుపరచిన విధానం ఈనాడు దేశానికే దిక్సూచిగా మారిందని తెలియజేస్తున్నాము. ఇప్పటికైనా బీజేపీ నాయకత్వం నాయకులు ప్రజలకు ఏదైతే అవసరమో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పరిపాలన చేయాలని ఇట్లాంటి కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలు మబ్బు పెట్టొద్దని ఈనాడు రాహుల్ గాంధీ ఆలోచన విధానం దేశ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, వపాటు జిల్లా పి సి సి అబ్జర్వర్ బత్తిన శ్రీనివాసరావు, రాష్ట్ర జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు, పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, జిల్లా ఆర్ టీ ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు హారికా నాయుడు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్,వచామకూరి వెంకటనారాయణ, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, నరాల నరేష్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జ సూర్యనారాయణ, కొంటెముక్కల నాగేశ్వరరావు, కిలారి అనిల్ కుమార్,యాసబోయిన శ్రీశైలం, బండి నాగేశ్వరరావు, పర్వత శ్రీనివాస్, జహీర్ ఆలీ, బెజ్జం గంగాధర్, మహమూద్, షేక్ పాషా, గడ్డికొప్పుల ఆనందరావు, బిక్షపతి రాథోడ్,వబచ్చలకూరి నాగరాజు, ముజాహిద్దీన్, గంగరాజు యాదవ్, భూక్యా సురేష్ నాయక్ నగేష్, జాని, ఫరీద్ ఖాద్రి, ఊరుకొండ చంద్రిక, సుగుణ, ప్రతిభారెడ్డి, భవాని, జ్యోతి, బిక్కసాని స్వరూప, సమీరాతదితర నాయకులు పాల్గొన్నారు.






# పాలకమండలి సమావేశానికి రండి

- ఎంపీ వద్దిరాజుకు మున్నూరు కాపు సంఘం ఆహ్వానం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పటాన్ చెరు మున్నూరుకాపు సంఘం పాలక మండలి ఈనెల 4వతేదీ ఆదివారం ప్రమాణ స్వీకారం చేస్తుంది. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మున్నూరుకాపు సంఘం భవనంలో ఆ రోజు సాయంత్రం 4గంటలకు జరిగే కార్యక్రమానికి, ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్ధార్ పుటం పురుషోత్తమ రావు, ప్రముఖులు డాక్టర్ నర్ర భిక్షపతి,మనం దినపత్రిక సంపాదకుడు ఉప్పరి రమేష్,నాయికోటి జీతయ్య తదితరులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే,ఈ సందర్భంగా ఏంకే మహాలక్ష్మీ,ఏంకే చేయూత పథకాలను ప్రారంభిస్తున్నట్లు ఎంపీ రవిచంద్రకు వారు వివరించారు.

# అమెరికా మహాసభకు అతిథిగా రండి..

- ఎంపీ వద్దిరాజుకు అమెరికా ఆహ్వానం





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యాన ఈ ఏడాది ఆగస్టులో అమెరికాలో జరిగే మహాసభకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఆహ్వానించారు. ఎంపీ రవిచంద్రను అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు, కన్వీనర్ సంగని రజనీకాంత్ పటేల్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్, మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ తదితరులు శుక్రవారం మధ్యాహ్నాం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన మున్నూరుకాపు ప్రముఖులందరిని ఒకే వేదిక మీదకు తీసుకువచ్చేందుకు గాను ఈ ఏడాది ఆగస్టు 30,31వ తేదీలలో అమెరికాలోని లీస్ బర్గులో మహాసభ నిర్వహిస్తున్నట్లు రజనీకాంత్ తెలిపారు. లీస్ బర్గ్ వీఏ 20176, లైమ్ స్టోన్ స్కూల్ రోడ్డులో ఉన్న ద్రోమవాళ్ల ఫామ్ 14980లో జరిగే మహాసభ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు, పలు అంశాలపై చర్చించనున్నామని రజనీకాంత్ ఎంపీ వద్దిరాజుకు వివరించారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

- **ఖమ్మంలో భారీ మానవహారం**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**





ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ లపై జరుగుతున్న నరమేధాన్ని వెంటనే ఆపివేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేస్తూ జడ్పీ సెంటర్ (అంబేద్కర్ చౌరస్తా) వద్ద రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక హక్కుల సంఘాల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, తెలంగాణ పీపుల్స్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి విజయ్, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్ర రవి, సేవాలాల్ సేన అధ్యక్షులు కిషన్ నాయక్, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు, భారత్ బచావో జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, కాకి భాస్కర్, రవి మారుతీ మరియు ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ పారా మిలిటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలు, సిఆర్పిఎఫ్, బస్తర్ ఫైటర్స్ సి- 60 కమాండోలు సంయుక్తంగా ఆదివాసులపై దాడులు చేస్తూ అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దేశ సరిహద్దుల్లో పాకిస్తాన్ బార్డర్ లో లేదా బంగ్లాదేశ్, చైనా సరిహద్దుల్లో ఉండాల్సినటువ ంటి బలగాలని ఈ దేశ పౌరులైనటువంటి ఆదివాసుల పైన దాడులు చేయడం దుర్మార్గమ న్నారు. మావోయిస్టు ముక్తభారత్ అని మాట్లాడుతూ మావోయిస్టులను తుద ముట్టించ డమే మా లక్ష్యం అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడడం అప్రజాస్వామికమన్నా రు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తూ అమాయక ఆదివాసి ప్రజల పైన నరమేధం జరుపుతున్నారు. ఈ దేశ బిడ్డలైనటువంటి ఆదివాసులను నిర్బంధం గా అణిచివేయడం సహించరానిది, దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. మరొక ప్రక్క కాల్పుల విరమణ పాటించండి అని మావోయి స్టు పార్టీ శాంతి చర్చలకు మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేసినప్పటికీ నేటికీ కనీస స్పందన లేకపోవడం నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. మేధావులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నప్పటికీ స్పందించకపోవడం సరైన విధానం కాదని అన్నారు. ఆదివాసులపై కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి కేంద్ర బలగాలని వెనక్కి పంపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చే విధంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ మానవహారం కార్యక్రమంలో ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, యలముడి కృష్ణయ్య, గుంతటి వీరభద్రం, CLC రాష్ట్ర నాయకులు విప్లవ కుమార్, HRF రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదర్ బాబా, తెలంగాణ విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షులు నరేందర్, రమేష్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు మోదం వెంకన్న, అశోక్, తెలంగాణ కార్మిక సంఘం నాయకులు దాసరి శ్రీను,దశరథ, జానీ, మహిళా సంఘం నాయకురాలు ఝాన్సీ, పోటు కళావతి, శోభ మంగతాయి, విద్యార్థి సంఘాల నాయకులు మస్తాన్, ప్రవీణ్, రామకృష్ణ, వెంకటేష్ అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు పేర్ల మధు, మాల మహానాడు నాయకులు సుధాకర్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు వై విక్రం, సింగు నర్సింగరావు, రషీద్, సర్దార్ హుస్సేన్, చుంచు విజయ్ కుమార్ మరియు ఈ మానవహారంలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఎమ్మెల్సీ తాతా మధు ఆత్మీయ పరామర్శ







**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ ఈ సందర్భంగా.. బోనకల్లు మండలం నాయకులతో కలిసి వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కలిసి విస్తృత పర్యటన చేశారు. బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వేమూరి నారాయణ గారిని వారి స్వగృహంలో పరామర్శించారు. బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామం నందు ఇటీవల మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకు న్న గుడిపూడి రమేష్ ను పరామర్శించారు. బోనకల్ మండలంలోని ఎల్.గోవిందాపురం లోని యనగల మురళి కుమారుడి వివాహం ఇటీవల జరుగగా, ఆ నూతన వధూవరులను ఆశీర్వదించారు. బోనకల్ మండలంలోని నారాయణపురం గ్రామంలో గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న శ్రీ కాకాని శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల పార్టీ అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు, చింతకానీ మండల పార్టీ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, మాజీ జడ్పీటీసీ బానోత్ కొండా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాస్ రావు, మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు వేమూరి ప్రసాద్, ఇటికల శ్రీనివాస్, పారా ప్రసాద్, కొనకంచి నాగరాజు, జక్రిపోతుల రవీందర్, గద్దల వెంకటేశ్వర్లు, బెజవాడ మల్లికార్జున రావు, ఎంగల కనకయ్య, చుంచు విజయ్ కుమార్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయం

- **అన్ని వర్గాలకూ సామాజిక న్యాయమే లక్ష్యం**
- **బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రజా సంక్షేమమే భారతీయ జనతా పార్టీ ధ్యేయమని, అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావుఉద్ఘాటించారు. జనగణనలో భాగంగా కులగణన కూడా నిర్వహించాలని బీజేపీ ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా మోడీ ప్రభుత్వానికి దన్యవాదాలు తెలుపుతూ ఆపార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు రాష్ట్ర కార్యవర్గంతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా మద్దతుతో, వారి ఆమోదం తో బిజెపి ప్రభుత్వం అనేక చారిత్రాత్మక బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించిందన్నారు. గతంలో కాంగ్రెస్ పాలకులు యూపీఏ ప్రభుత్వంలో వారి స్వలాభం కోసమే బిల్లులను ప్రవేశపెట్టి బలవంతంగా ప్రజలపై రుద్దేవారని విమర్శించారు. ప్రజలకు లబ్ది చేకూరేలా, సామాజిక న్యాయం కల్పించేలా పాలిస్తున్నది ఒక్క బిజెపి ప్రభుత్వం మాత్రమేనని, కుల మతాలకతీతంగా దేశ ప్రజలంతా బిజెపి బిల్లులను స్వాగతిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. దశాబ్ధాల కాలం క్రితం జరిగిన జన గణన తప్ప ఇప్పటి వరకూ దాన్ని పునరుద్ధించిన దాఖలాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయిందన్నారు. అప్పటి జనాభా ప్రాతిపదికన ఆలోచిస్తే 50శాతం మేర జనాభా పెరిగిందని, దానికనుగుణంగా కులగణన నిష్పత్తి ప్రకారం సామాజిక న్యాయం చేయడమే బీజేపి లక్ష్యమని పేర్కొన్నారు. అందులో



భాగంగానే జనగణనలో కులగణనను క్రోడీకరించిందని స్పష్టం చేశారు. కుల గణన వలన ఓబీసీలతో పాటు పేద మైనార్టీ వర్గాలకు కూడా రాజకీయపరంగా, ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాల పరంగా, రిజర్వేషన్ల పరంగా న్యాయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర తీసుకున్న కులగణన నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని, ప్రజలకు



మేలు చేకూర్చేలా బిల్లులను ప్రవేశపెడుతూ వారి గుండెల్లో గూడు కట్టుకుంటున్న ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఇవి.రమేష్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణను తీసుకురావడంలో ఏదో ఘనత సాధించినట్లు ప్రగల్భాలు పలుకుతుందని, ఆది నుండి కులగణను వ్యతిరేకించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జ్ అల్లిక అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటీవ్ సభ్యులు జ్వాలా నర్సింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, అధికార ప్రతినిధి వీరవెల్లి రాజేష్, పమ్మి అనిత, టేకుమల్ల వీరూగౌడ్, రవిరాథోడ్, ఆర్‌విఎస్.యాదవ్, రుద్రగాని మాదవ్ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఇగ్నైట్ స్కూలు దినదినాభివృద్ధి చెందాలి

- **ప్రారంభోత్సవ వేడుకలలో ఎమ్మెల్సీ తాతా మధు**







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఇగ్నైట్ స్కూలు దినదినాభివృద్ధి చెందుతూ అందరి మన్ననలు పొందుతూ ఉత్తమ విద్యార్థులను తయారు చేసి సమాజానికి అందిం చాలని ఎమ్మెల్సీ డిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాత మధుసూ దన్ ఆకాంక్షించారు. ఖమ్మం నగరంలో డైరెక్టర్లు పాటి మాధవ రావు, గుర్రం శ్రీహరి, ధనిశెట్టి రాజేష్, తమ్మ రామకృష్ణారెడ్డి ల చే నూతంగా ప్రారంభమైన ఇగ్నైట్ స్కూలుకు, ముఖ్య అతిథులుగా హాజరై, సరస్వతి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఈ కార్యక్రమ ంలో కార్పొరేటర్లు సరిపూడి రమాదేవి సతీష్, చావా నారాయణ రావు, నాయకులు ముత్యాల వెంకటప్పారావు, చుంచు విజయ్ కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.